


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం 09 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


### రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్

# జవహర్ జిల్లా పర్యటన

**మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మెన్ కేఎస్ జవహర్ ను బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అంతకుముందు ..వార్త 2వ పేజీలో



# తొలిసారి ట్రూడౌన్..

## విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

(కడప బ్యూరో - మేజర్‌న్యూస్)

విద్యుత్ రంగంలో తొలిసారి వినియోగదారులకు ట్రూ అప్ చార్జీల కింద వసూలు చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈ ఆర్సీ) నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గత నెల సెప్టెంబర్ 27న ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.923.55 కోట్లను విద్యుత్ చార్జీలలో జమ చేయనున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులపై భారం మోపిన విషయం విదితమే. కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి ఆదిశగా తొలి అడుగు వేసింది. కడప జిల్లాలో ట్రూడౌన్ చార్జీల కింద రూ.22 కోట్లకుపైగా వినియోగదారుల నవంబర్ బిల్లులకు జమ చేయనుంది. దీంతో కడప సర్కిల్ పరిధిలో 8.97 లక్షల మంది వినియోగదారులు లబ్ధి పొందనున్నారు. 2లో

**యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు**

**జిల్లాలో రూ.22 కోట్లకుపైగా తిరిగి చెల్లింపు**

**నవంబరు నుంచి 2026 అక్టోబర్ వరకు సర్దుబాటు**

**8.97 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి**

### చార్జీల సర్దుబాటు ఇలా..

ట్రూడౌన్ చార్జీల రూపంలో జిల్లాకు వస్తున్న రూ.22 కోట్లను ఈ ఏడాది నవంబరు నుంచి 2026 అక్టోబర్ వరకు వచ్చే బిల్లులో యూనిట్‌కు 13 పైసలు చొప్పున వినియోగదారులకు సర్దుబాటు చేస్తారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగదారులు వినియోగించుకున్న యూనిట్లకు లెక్కకడతారు. అంటే సుమారు యూనిట్‌కు 13పైసల చొప్పున గత ఏడాది కాలంలో వినియోగించిన యూనిట్లకు లబ్ధి చేకూరుతుంది.

### ఆర్టీపీపీ 5వ యూనిట్

# ఉత్పత్తి నిలిపివేత



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరమ్మత్తుల నేపథ్యంలో 5వ యూనిట్ లో విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేసినట్లు ఆర్టీపీపీ సీఈ వాసుదేవరావు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ..వార్త 2వ పేజీలో

### భూ సమస్యలపై

# ప్రత్యేక దృష్టి

**దీర్ఘకాలిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు**

**నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** జిల్లా లో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందు లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో..ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ను నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జేసీ అదితి సింగ్ తో కలసి ప్రజాపిర్యాదులను పునఃపరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి.. ఇందు లో భాగంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... ఇందుకు ఆర్ డిఓలు వారి పరిధిలో గల మండలాల వారీ గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో ...వార్త 2వ పేజీలో

### టమోటాకు గిట్టుబాటు ధరలేక రోడ్ల పక్కన

# పారబోసిన రైతులు

లింగాల మేజర్‌న్యూస్:



2లో

## రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ జిల్లా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)



ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకోగా జిల్లా అధికారులు, స్థానిక నేతలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ పలువురు ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్, ఎస్సీ నాయకులతో భేటీ అయ్యారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. ఆయన కలిసిన వారిలో కడప ఆర్డిఓ జాన్ ఐర్విన్, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డీఎస్పీలు, ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు, స్థానిక నేతలు, తదితరులు ఉన్నారు.

## టమోటాకు గిట్టుబాటు ధరలేక రోడ్ల పక్కన పారబోసిన రైతులు

### రైతులను పరామర్శించిన కాంగ్రెస్ నేత తులసిరెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని అంబకపల్లి నూతికోనలో టమోటలకు మార్కెట్ వద్ద గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్ల పక్కన టమోటాలను పారబోసే పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, రాజ్యసభ మాజీ సభ్యులు మాజీ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా కిలోకు ?20 చొప్పున టమోటాలను కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి,అని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. అలాగే పులివెందుల నియోజకవర్గంలో శీతల గిడ్డంగులు (కోల్డ్ స్టోరేజ్) మరియు ఫ్రూట్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, ఐచెర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీపీపీ 5 వ యూనిట్ ఉత్పత్తి నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్టీపీపీలో 5వ యూనిట్ మినహా 1,2,3,4,6 యూనిట్ల లో యధావిధిగా విద్యుత్ ఉత్పత్తి పనులు జరుగుతుందనీ అన్నారు. యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి సరిపడినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని తెలియజేశారు. 5వ యూనిట్ లో సుమారు 30 రోజుల పాటు ఓవరాలింగ్ పనులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

## మాకు న్యాయం చేయండి

### డీఎస్పీని ఆశ్రయిస్తున్న బాధితురాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులి వెందులలోని స్థానిక ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు బుధవారం పులి వెందులడిఎస్పీ మురళి నాయక్ ను కలిశారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలుఅన్యాయం జరిగింది మాకు న్యాయం చేయండి అంటూ ఆయనను కలిశారు. వారి సమస్యను సావ్రమస్యంగా విని సమస్యను తప్పకుండాపరిష్కరిస్తామని వారికి తెలిపారు. రెండు మూడు రోజుల్లో మీ సమస్య పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఎన్నో రోజుల నుంచి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న పని కావడం లేదంటూ తమ ఆవేదన ఆయనకు తెలిపారు.తప్పకుండా వెంటనే మీ సమస్య పరిష్కారం అవుతుందని వారికి ఆయన హామీ ఇవ్వడంతో బాధిత మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎస్పి తో పాటు, రూల్స్ ఎన్.వి రమణ పాల్గొన్నారు.

# తొలిసారి.. ట్రూడౌన్!

(కడప బ్యూరో - మేజర్‌న్యూస్)

గత ప్రభుత్వ హయాంలో ట్రూ అప్ పేరిట విద్యుత్తు బిల్లుల బాదుడు గురించి వినియోగదారులందరికీ తెలిసిన విషయమే. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం తొలిసారిగా ట్రూ డౌన్ పేరిట బిల్లుల భారం తగ్గిస్తోంది. ఈ ప్రక్రియ నవంబరు నుంచి తగ్గింపు ప్రయోజనాలతో అందుబాటులోకి రానున్నాయి. దీంతో కడప జిల్లా పరిధిలో రూ.22 కోట్ల మేర ఉపశమనం లభించనుంది. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమనీ, అవసరమైతే తగ్గిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.

**యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు...**


కడప సర్కిల్‌కు సంబంధించి ప్రస్తుతం 8,97,853 సర్వీసులున్నాయి. అందులో గృహ సర్వీసులు 6,76,940 సర్వీసులు, వాణిజ్య సర్వీసులు 83,787, పరిశ్రమలకు సంబంధించి 5,915 సర్వీసులు, వీధి దీపాలు, మంచినీటి సర్వీసులు, కుటీర పరిశ్రమలకు సంబంధించి 12,332 సర్వీసులు, వ్యవసాయానికి సంబంధించి 1,18,879 సర్వీసులున్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తోంది. తద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3304.13 మిలియన్ యూనిట్ల వినియోగించగా, 2024-25 సంవత్సరంలో 3684.23 మిలియన్ యూనిట్స్ విద్యుత్ వాడకం జరిగింది. ముఖ్యంగా విద్యుత్తు కొనుగోళ్లు, సరఫరా, పంపిణీ నష్టాలు, ఇతర వ్యయాలతో కలిపి ఎఫ్‌పీపీసీఏ కింద ట్రూ అప్ పేరిట యూనిట్‌కు 40 పైసలు చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన కొనుగోళ్లు, వాస్తవ లెక్కలపై కూటమి ప్రభుత్వం సమీక్షించింది. అదనంగా వసూలు చేసిన మొత్తంలో కొంత వినియోగదారులకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు జరిగిన విద్యుత్తు వినియోగం ఆధారంగా యూనిట్‌కు 13 పైసలు చొప్పున తగ్గించనున్నారు. నవంబరు నుంచి ఏడాది పాటు (అక్టోబర్-2026 వరకు) ఈ మేరకు తగ్గించి బిల్లులు ఇవ్వనున్నారు. ఈ ట్రూ డౌన్ విధానం ద్వారా జిల్లాలో ఉన్న వినియోగదారులకు రూ.22 కోట్లకుపైగా లబ్ధి చేకూరనుందని విద్యుత్తు శాఖ అధికారులు తెలిపారు.

**చార్జీల సర్దుబాటు ఇలా..**

ట్రూడౌన్ చార్జీల రూపంలో జిల్లాకు వస్తున్న రూ.22 కోట్లను ఈ ఏడాది నవంబరు నుంచి 2026 అక్టోబర్ వరకు వచ్చే బిల్లులో యూనిట్‌కు 13 పైసలు చొప్పున వినియోగదారు లకు సర్దుబాటు చేస్తారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు వినియోగదారులు వినియోగించుకున్న యూనిట్లకు లెక్కకడతారు. అంటే సుమారు యూనిట్‌కు 13పైసల చొప్పున గత ఏడాది కాలంలో వినియోగించిన యూనిట్లకు లబ్ధి చేకూరుతుంది. ఉదాహరణకు వినియోగదారుడు ఏడాది కాలంలో సరాసరి 2,400 యూనిట్లు వినియోగిస్తే అందుకు సంబంధించి రూ.322 లబ్ధి చేకూరుతుంది. 2024 ఏప్రిల్లో ఒక వినియోగదారుడు 200 యూనిట్లు వినియోగిస్తే అందుక సంబంధించి ట్రూడౌన్ చార్జీలు రూ.26.86 వస్తాయి. ఈ మొ త్తాన్ని ఈ ఏడాది నవంబర్‌లో వచ్చే బిల్లులో సర్దుబాటు చేయనున్నారు. అలా 2024 మేలో వచ్చిన ట్రూడౌన్ చార్జీలు ఈ ఏడాది డిసెంబర్ లో సర్దుబాటు చేస్తారు. ఇలా వచ్చే ఏడాది అక్టోబర్ వరకు తిరిగి ఇస్తారు.


# వైసీపీ పాలనలో కల్తీ మద్యం ఏరులై పారింది

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ పాలనలో కల్తీ మద్యం ఏరులై పారిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో నాసిరకం మద్యం లేదని, ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా చేశానని తెలపడం విడ్డూరంగా వుందన్నారు. గత ప్రభుత్వంలో డిస్టిలరీలోనే కల్తీ మద్యం తయారీ జరిగి షాపులకు కాకుండా ఏకంగా నేతలకు సరఫరా జరిగి భారీగా ఆదాయం పొందారని విమర్శించారు. జగన్ జే బ్రాండ్ కల్తీ మద్యానికి ఎందరో అనారోగ్య పాలవడం, చాలా మంది మరణించారని గుర్తు చేశారు. లలిక్కర్ స్కాం జరిగి, ఎంతో మంది జైలు జీవితం గడపడం వాస్తవం కాదా అన్నారు. మెడికల్ కాలేజ్ ల విషయంలో సంతకాల సేకరణ అన్నారని, రాష్ట్రానికి మంజూరైన 17 మెడికల్ కాలేజ్ లలో కనీసం ఆయన స్వంత నియోజకవర్గం పులివెందుల లో కాలేజ్ ని కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రవేట్ వ్యక్తులతో కళాశాల నిర్మాణం, అభివృద్ధి చేయించి కొన్ని సంవత్సరాల తర్వాత తిరిగి ప్రభుత్వ పరం చేయించుకుంటుందని వివరించారు. మొలకల చెరువులో నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులు గతంలో వైసీపీలో వుండి టిడిపి లోకి వచ్చిన వారేనని, వారి పాత్ర వుందని తెలియగానే తాము పార్టీ నుండి సస్పెండ్ చేసి విచారణ కు ఆదేశించడంతో పాటు సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, నాయకులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి



రెవెన్యూ, భూ సమస్యలు,కోర్టు వ్యవహారాలు,కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు.

**సీఎంకు అందిన ఫిర్యాదుపై ఫోకస్..**

వీటి తో పాటు ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి అందిన పిర్యాదులను పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా... ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధి లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ...కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించడం జరిగింది. ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణ,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐ లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పైన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన జీఎస్టి 2.0 కార్యక్రమం పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమని కళాశాల ప్రిన్సిపాల్ కె రామిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలి

### కరస్పాండెంట్ డా.ఎస్ఎఫ్ బాషా

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** చదువులో రానించి క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ డా.ఎస్ఎఫ్ బాషా అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తమ విధ్యార్థులు అత్యంత ఉత్తమ ప్రతిభ కనపరచారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వెల్లడించారు. అండర్-14 విభాగంలో యోగా, చెస్, కబడ్డీ పోటీల్లో ఎస్.అబిదా, వివిఎస్.నూజత్, పి.హీన, కె.నిత్య పూజిత ప్రతిభ చూపారు. అండర్-17 విభాగంలో చెస్ పోటీల్లో సిఎస్.సఫా మెహముదా ప్రతిభ కనబరచింది. అలాగే అండర్-14 బాలుర విభాగంలో వాలీబాల్, రన్నింగ్ రేస్, కబడ్డీ క్రీడా పోటీల్లో ఎస్.అస్ఫర్, పి.మహీధర్, ఎస్.అబ్దుల్ వహాబ్, ఎస్.షాహిద్‌లు మంచి ప్రతిభ చూపారు. వీరి ప్రతిభ పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ముబీనా, డైరెక్టర్ డా.అన్వరుల్ హక్, పీఇటి జనార్ధన్ హర్షం వ్యక్తం చేశారు.

## జీఎస్టీ పై అవగాహన సదస్సు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సును ఉద్దేశించి కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, లెక్చరర్ గాయత్రిలు మాట్లాడుతూ ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై విద్యార్థినీలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగినది, సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జీఎస్టీ ధరల తగ్గింపుపై విద్యా ర్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.జీఎస్టీ తగ్గిన ధరలను వివరాలను ఎంత మేరకు ఆదా ఉంటుందనే విషయాలను ప్రజలకు తెలపాలన్నారు.నిత్యవసర వస్తువులు ఎలక్ట్రానిక్ యంత్రాలు గృహాలకు అవసరం వచ్చే పరికరాలు తిను బండార వస్తువుల ధరలను క్షుణ్ణంగా పరిశీలించి మార్కెటింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## అనాథలు, వృద్దులకు అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని కమలాపురం వాస్తవ్యులు కీర్తిశేషులు పోలుదాసు లక్ష్మయ్య మాస వర్ధంతి సందర్భంగా హిమ వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిమవర్షిణి ఫౌండేషన్ సభ్యులు పురుషోత్తం,రెడ్డి లక్ష్మణ్, వెంకట సురేష్ బాబు, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి, దాతలు పాల్గొన్నారు. అనంతరం వృద్దులు దాతలకు, ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ ఆదేశాల మేరకు, రాష్ట్ర యస్‌సి కమిషన్ చైర్మన్ కె. సామ్యుయేల్ జవహర్ ను యం. ఆర్. పి. యస్.రాష్ట్ర అధికార ప్రతినిధి ఎదురూరు బాబు మరియు జిల్లా అధ్యక్షుడు కొట్టం సుబ్బారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యస్‌సి, యస్‌టిల అభివృద్ధి కోసం పలు ముఖ్యమైన అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కడప జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా యస్‌సి సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై యం. ఆర్. పి. యస్.కమిటీ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. యస్‌సి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఎస్సీలకు రద్దయిన పథకాల పునరుద్ధరణ చేసి వారి ఆర్థిక పురోగతికి చేయూత నివాలన్నారు. పరిశ్రమల శాఖలో సబ్సిడీ మోసంపై అభ్యర్థించారు. ఈ మోసం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లమని, ఈ విషయంపై తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎదురూరు బాబు రాష్ట్ర అధికార ప్రతినిధి, పైయింటి సునీల్ కుమార్, కడప నగర అధ్యక్షుడు,సమగాల్ల రాజు, కడప నగర కార్యదర్శి కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగాల మండలం ఎస్‌జి ఎఫ్ పాఠశాలల క్రీడా పోటీలు



**లింగాల మేజర్‌న్యూస్:** ఈరోజు ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నందు క్రీడలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓలు విశ్వనాథరెడ్డి, మరియు రామకృష్ణయ్య, హాజరయ్యారు. ఎంఈఓ 1 విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో మండలంలోని ఐదు పాఠశాలల క్రీడాకారులు పార్నపల్లి, లింగాల, బోనాల, పెద్దకూడాల, వెలిదండ్ల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగ, చెస్, బాడ్మింటన్, అథ్లెటిక్స్ క్రీడాంశాలలో నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డారు. అలాగే చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని క్రీడల వలన శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతాయని ఆయన మాట్లాడారు. ఎం ఈ ఓ,2 రామకృష్ణయ్య మాట్లాడుతూ తరువాత క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో ఎన్నిక కాబడిన క్రీడాకారులు ఈనెల 20వ తారీకు తరువాత పులివెందులలో జరుగబోవు పులివెందల నియోజకవర్గ స్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు. అలాగే లింగాల మండల ఎస్‌జి ఎఫ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ విక్టర్ మాట్లాడుతూ విద్యార్థులచే మరెన్నో ఆటలలో పాల్గొనేలా చేస్తామని ఈ విద్యార్థులకు మునుముందు ఎన్నో బహుమతులు వచ్చేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అర్జున్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి శూన్యం

### వైసిపి నాయకుడు రమణారెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడులో వైసిపి మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు గమనిస్తే, పేదలకు ప్రభుత్వ విద్యా, వైద్యం వద్దు- ప్రయివేటు మెడికల్ కాలేజీలు ముద్దు అనే విధంగా ఉన్నదని వై యస్ ఆర్ సీ పీ పార్టీ నాయకులు కడప రమణా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ప్రభుత్వాలు పేద పిల్లల్ని విద్యా,వైద్య డాక్టర్లుగా తయారుచేసి, భవిష్యత్‌లో రాష్ట్ర ప్రజలకు ఉచిత వైద్యం అందచేయాలన్న దూరదృష్టితో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలు మంజూరు చేయించి నిర్మించారు. కూటమి ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కి, ప్రయివేటీకరణ చేయాలన్న ఆలోచన కూటమి ప్రభుత్వ ఆలోచించడం చాలా దారుణం.ఈ రోజుల్లో విచ్చల విడిగా కల్తీ మద్యం తయారీలో అధికార పార్టీ బడానాయకులు ,మండల స్థాయి బ్రాంది షాపులు నిర్వహణ, చోట,మోట నాయకులకు,రాష్ట్రమంతా,గ్రామ,గ్రామాన,వీధి,వీధిన బెల్ట్ షాపుల నిర్వహణ కార్యకర్తలకు అప్పగింత,సంపద సృష్టిలో భాగమే.గత తెలుగుదేశం ప్రభుత్వంలో నీరు చెట్టు పనుల కింద తమ కార్య కర్తలకు జన్మభూమీ కమిటీల పేరున దోచి పెట్టినట్లు,ఇప్పుడు కల్తీ (లిక్కర్ కిక్కుతో) మద్యం ప్రియుల ప్రాణాలతో తమ కార్యకర్తలకు సంపద సృష్టించిన ఘనత అధికార కూటమి ప్రభుత్వానిదే అని వైసిపి నాయకుడు మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి ఆరోపించారు.

# పరామర్శించడానికి వెళితే కేసులు నమోదు చేస్తారా ?

### కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** దాడిలో గాయపడిన వారిని పరామర్శించడానికి వెళితే కేసులు నమోదు చేస్తారా?అని వైకాపా నాయకులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని నగరిగుట్టలో గత నాలుగు రోజుల క్రితం తెలుగుదేశం నాయకులు, వైకాపా నాయకులు రాళ్లు, బీరు బాటిల్, మారనాయుధాలతో దాడులకు పాల్పడిన విషయం విధితమే. ఈ దాడులలో వైకాపా నాయకులు అంజనప్ప లక్ష్మయ్య లకు గాయాలయ్యాయి. ఈ సంఘటనపై ఆనాడు పోలీసులు శీను, రాజేష్‌తో పాటు మరికొందరు అలాగే అంజనప్ప, లక్ష్మయ్య తో పాటు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి అంజనప్ప వర్గీయులను అదుపులోకి తీసుకున్నారు. అయితే గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజన్నప్ప, లక్ష్మయ్యలను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫిజ్, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్లు, మరికొందరు వైకాపా నాయకులు పరామర్శించడానికి ఆస్పత్రికి వెళ్లి ఘర్షణ గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు బాగున్నా ఘర్షణకు ఎటువంటి సంబంధం లేని వైకాపా నాయకులను పోలీసులు కేసులో ఇరికించినట్లు సమాచారం. రాజకీయ ఒత్తిడితో పోలీసులు కేసు నమోదు చేశారని, ఎంత రాజకీయ కక్ష అయినా ఎటువంటి సంబంధం లేకుండా కేసు ఎలా నమోదు చేస్తారని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పరామర్శించడానికి వెళ్లిన కొందరిపై కేసు నమోదు చేసి మరికొందరిపై నమోదు కేసు నమోదు చేయకపోవడంతో పలు విమర్శలకు దారితీస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని కలిసి ఫిర్యాదు చేశారు. ఎస్పీకి ఫిర్యాదు చేశాక కేసు నమోదు చేయడం గమనార్హం. ఏదేమైనాప్పటికీ కూటమి ప్రభుత్వం తీరు చూస్తే ఛి ఛి నవ్విపోదులుగాక అన్నట్లు ఉంది అని పలువురు విమర్శిస్తున్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ నాయకులు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్,మాజీ మంత్రి వర్యులు కె.ఎస్ జవహర్ ను బుధవారం ఎస్ సి సెల్ టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి టుంకూరు రామాంజనేయులు, కమలాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నూరు రామ్ ప్రసాద్ లు కడపలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లినట్లు తెలిపారు.

# పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది

### పేద విద్యార్థులకు దాతలచే సైకిళ్ల పంపిణీ

**కలసపాడు మేజర్‌న్యూస్ :** పాఠశాల అభివృద్ధికి మరియు పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి,ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జడ్పీ హైస్కూల్ గా అప్గ్రేడ్ చెందిన తెల్లపాడు హై స్కూల్ నందు చదువుతున్న కొండపేట గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులకు గ్రామంలోని యువ నాయకుడు దేవసాని మోహన్ రెడ్డి,సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బొంత రమణయ్య లు సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన మస్తాన్ వలి,రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో ముగ్గురు విద్యార్థులకు సైకిళ్ళతోపాటు ఆట వస్తువులు,ప్రస్తుతం ఇద్దరు విద్యార్థులకు సైకిళ్ళు అందజేసిన దాతలు మోహన్ రెడ్డి, రమణయ్యల దాతృత్వం వెలకట్టలేనిదన్నారు. వారికి,వారి తల్లిదండ్రులైన దేవసాని నారాయణమ్మ,బొంత సుబ్బయ్యలకు అభినందనలు తెలియజేశారు ఇదే స్ఫూర్తితో గ్రామంలోని నాయకులు యువకులు పాఠశాల అభివృద్ధికి సహకరి



ంచాలన్నారు. పాఠశాలలో తరగతు గదుల కొరత,ఫర్నిచర్ కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ వసతులపై తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు కూడా దాతలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా బాగా చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. జోజిరావు, ఉపాధ్యాయులు ప్రభు, బి.ఎన్.వి ప్రసాద్,మధుసూదన్ రావు, మునయ్య, మస్తాన్వలి, వినోద్ కుమార్,దాతల కుటుంబ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్యాధికారి సుధాకర్ రెడ్డి విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థులకు దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కళ్ల అద్దాలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు.కళ్లద్దాలు అవసరమైన విద్యార్థులకు జిల్లా ఎన్ పీసీబీ కంటి అద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అలాగే అక్టోబరు రెండవ గురు వారము ప్రపంచ దుస్థితి దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు దృష్టిలోపాలు,కంటి జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రమణయ్య,చెన్నూరు పీహెచ్సి హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్య, సిహెచ్ఓ రేఖ,ఆశా ముకుంద పాల్గొన్నారు.

# దాతల దాతృత్వ సహకారం ఎనలేనిది


**- ఎంఇఓ స్టాలిన్ ఐజాక్**

**- దివ్యాంగ చిన్నారులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దాతల దాతృత్వ సహకారం ఎనలేనిదని ఎంఇఓ స్టాలిన్ ఐజాక్ అన్నారు. బుధవారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు సింగారెడ్డి నరసింహారెడ్డి, సుకన్య దంపతుల 40వ పెళ్లి రోజు వేడుకలను స్థానిక భవిత దివ్యాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు దుప్పట్లు, స్కూల్ టైలు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఎంపిపి పాఠశాల విధ్యార్థులందరికీ స్కూల్ టైలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పెళ్లి రోజు వేడుకలను దివ్యాంగ చిన్నారుల మధ్య నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు సులోచన, చంద్రకళావతి, భవిత కేంద్ర సిబ్బంది యశోద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# హరిహర పుత్రునికి విశేష పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు సమీపాన కోతి సమాధి వద్ద కొలువై ఉన్న అయ్యప్ప ఆలయంలో బుధవారం హరిహర పుత్రునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయాస్తమాన ప్రధాన అర్చకులు గురుస్వామి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, కర్పూర హారతులు, అయ్యప్ప నామస్మరణ, తదితర పూజ కైంకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటస్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని, రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మాల ధారణ ధరించే స్వాములకు ఆలయంలో కావలసిన అన్న ప్రసాదాలు సదుపాయాలను భక్తుల సహాయ సహకారాలతో ఒక సంవత్సరం లాగే యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురాణ ఇతిహాసాలు మన సంస్కృతికి ప్రతిరూపాలు


**ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు. - భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడని, అశాంతితో అలమటిస్తున్న ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతిని కలిగిస్తాయని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొంటూ రామాయణం ,మహాభారతం ,మహా భాగవతం ఈ పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపమన్నారు .ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో రామాయణం చెబుతుంది .ధర్మార్థ కామమోక్షాలను తెలియజేసే ధర్మ శాస్త్రము ,నీతి శాస్త్రము మహాభారతం .మహా భాగవతం మోక్ష శాస్త్రం . ధ్రువుడు, ప్రహ్లాదుడు , ముచికుందుడు, అంబరీష్యుడు మొదలగు భాగవతోత్తముల కథల ద్వారా విజ్ఞానాన్ని అందించే మోక్ష శాస్త్రమే భాగవతం .భాగవతాన్ని చదివినా,విన్నా ,భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించినా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి. అనేకమంది భాగవతులు నిరంతరము భాగవత సప్తాహ కార్యక్రమంలో పాల్గొంటూ సమాజాన్ని మంచి బాటలో నడిపించాలని చూస్తున్నారు. వీరిలో చాలామంది ఆర్థిక పరిస్థితి బాగా ఉండదు . అటువంటి భాగవతులకు కళాకారుల పింఛను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు .ఈ భాగవత సుప్తాహం కార్యక్రమంలో సింహాద్రిపురం భాగవతులు చాగంటి బాలకృష్ణారెడ్డి, అమర్నాథ్, రాజ మునీంద్ర ,రామకృష్ణారెడ్డి ,చిన్న సుబ్బయ్య ,నాగేశ్వర్ రెడ్డి, రాజీవ్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,పూల నజీర్ ,బ్రహ్మానంద రెడ్డి, అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,బండారు వెంకటేశు, ఐచర్ రమణ పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన టిడిపి కార్యకర్త

**పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎం.ఎల్.ఎ. కృష్ణ చైతన్య రెడ్డి**



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పగడాల పల్లి గ్రామానికి చెందిన చిన్న మల్లారెడ్డి ((అలియాస్ చిట్టి మిట్టి )) నిన్నటి తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయాన్ని టిడిపి మండల అధ్యక్షుడు ఎస్. పి. జి. ఆర్ ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన హుటాహుటిన గ్రామానికి వచ్చి మృతుడు చిన్న మల్లారెడ్డికి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చి పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి సహకరిస్తాం వేలూరు శ్రీనివాస్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో బాకరాపురం లోగల జయమ్మ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముడి గుడిని వేలూరు శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు అనంతరం వేలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జయమ్మ కాలనీలో శ్రీరాముడు భక్తులు శ్రీరాముని గుడిని నిర్మిస్తుండటం శుభ పరిణామముఅని ఆ శ్రీరాముడు ఆశీస్సులతో కాలనీ వాసులందరికీ మంచి జరుగుతుందని అన్నారు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు శ్రీరాముడి గుడి నిర్మాణ బాధ్యతలు చూస్తున్న నరసింహులు అభినందించారు ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కన్వీనర్ కొప్పల శ్రీనివాస్ రెడ్డి హిందూ ఐక్యవేదిక నాయకుడు అనిమెల్ల రామ్మోహన్ కాలనీవాసులు పాల్గొన్నారు

# సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కమార్గం చూపాలి

**పలు వార్డులలో సమస్యలను పరిశీలించిన వైఎస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజల నుండి వస్తున్నటువంటి సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులు వార్డు ప్రజాప్రతినిధులు పరిష్కా మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల భాగంగా బుధవారం పులివెందుల పట్టణంలోని పలు వార్డులలో తలెత్తిన సమస్యలను అధికారులతో కలిసి బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ, రాజీవ్ గాంధీ కాలనీ సమీపంలో నీళ్ల ట్యాంకు, జయమ్మ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను అధికారులతో కలిసి పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను అధికారులు వార్డు ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోట రాజశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రతకు సహకరించాలి

## -ఎంపీడీవో వెంకటరమణయ్య



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** గ్రామ పరిశుభ్రత కోసం ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీవో వెంకటరమణయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో పర్యటించి పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఇంటిలోని చెత్తను ప్రభుత్వం ఇచ్చిన ప్లాస్టిక్ డబ్బాలలో నింపి హరిత రాయబారులకు అందివాలని, గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. జీఎస్టీ శాతం ప్రకారమే వ్యాపారస్తులు అమ్మకాలు జరపాలని తెలిపారు.

# నకిలీ మద్యం తయారీ, బెల్ట్ షాప్‌లను అరికట్టాలి

**– వీలైతే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి**

**– ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు, ప్రజాక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యం తయారీని, బెల్ట్ షాప్ లను అరికట్టాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంచినీరు దొరకడం లేదు కానీ మద్యం ఎక్కడ బడితే అక్కడ దొరుకుతుందన్నారు. నకిలీ మద్యం తయారీ విచ్చల విడిగా కొనసా గుతు ందని ఆరోపించారు. దీనికి సరికొత్త ఉదాహరణ మొలకల చెరువులో నకిలీ మద్యం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ అధికారుల దాడి అన్నారు. మద్యం వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మదనపల్లి, నెల్లూరు జిల్లాలోని విడవలూరు, బాపట్ల తదితర ప్రాంతాల్లో ఇటీవల చోటు చేసుకున్న ఘటనలు నిదర్శనమన్నారు. వీలైతే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని తులసిరెడ్డి కోరారు. మద్యం పాలసీలో వైకాపా, టీడీపీ కూటమిల వైఖరి దొందూ దొందే అనేలా ప్రవర్తిస్తున్నట్లు మండిపడ్డారు.

# టీడీపీ..ఇమేజ్ మసక బారుతోందా?

**దీనికి రక్షణ వ్యవస్థ కారణమా?**


**అధినాయకత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తోందా?**

**ప్రజల మనోభావాలను అంచనా వేస్తే వాస్తవమేనా?**

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం లో తెలుగుదేశం పార్టీ పై అప్పుడే అసంతృప్తా. నాయకుల మాటే పోలీస్ వ్యవస్థకు శాసనమా ? అలా అయితే రాబోయే రోజుల్లో పార్టీ ప్రతిష్ట ప్రజల్లో కోల్పోయి అధి నాయకులకే ఇబ్బందులు కలిగే రోజులు దగ్గరలో ఉన్నట్లే అని ప్రజల భావనగా కనిపిస్తోంది.దిక్కులేని వారికి, ఆపదలో ఉన్నవారికి, అన్యాయం జరిగిన వారికి దేవుడే దిక్కు ..అది జరగకపోతే ఆ తర్వాత పోలీసులే దిక్కు కానీ ప్రజల మనోభావాలను బట్టి నాయకులు చెప్పిందే పోలీసులకు వేదంలా కనిపిస్తోందని, దిక్కు లేని దరిద్రులకు ఎక్కడా న్యాయం జరగదని అసలు స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే కొద్దిమంది జనాలు ఉన్నారంటే విశేషం.ఈ మధ్య మండలంలోని రెండు మూడు గ్రామాలలో జరిగిన సంఘటనలను బట్టి పోలీస్ అధికారులు తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉండటం విషయాలన్నీ ఎమ్మెల్యే వరకు వెళుతున్నాయా? లేదా? వెళుతున్నా చూస్తూ ఊరకున్నారా అనే సందేహాలు ప్రజల్లో కలగటం గమనార్హం....ఏది ఏమైనా జిల్లాలోని ఎమ్మెల్యేలందరిపై కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి రెండవ స్థానంలో నియోజకవర్గ కృషి చేస్తున్నాడని అధినాయకత్వం అయితేనేమి, జిల్లా ప్రజల్లో అయితేనేమి మంచి పేరు సంపాదించుకున్న యువ శాసనసభ్యులు ఖచ్చి తంగా ,, కాస్త కటువుగా"" చట్టం మా చుట్టంలిలి అని భావించే పోలీస్ యంత్రాంగంపై శ్రద్ధ చూపాలని ప్రజలు వార్తాపత్రికల ద్వారా ఈ విషయం ఎమ్మెల్యే వరకు వెళ్లాలని యోచిస్తుండటం సబబే నేమో.


# ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యం

**రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే – మీ ఆయుష్షు రెట్టింపు**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మ పండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి. కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమ నులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరో ధించడంలో సహాయ పడుతుంది. దాని మ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగు పరచడం, రక్తపో టును తగ్గిం చడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధి ంచడం ద్వారా గుండె ఆరోగ్యంపై సాను కూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే ఆహారంలో విటమిన్లు సి, కె, పొటా షియం, డైటరీ ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను తీసుకోవడం చాలా అవసరం. రోజూ ఉదయం పూట గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే.. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. ఇది మలబద్ధకానికి కూడా మంచి నివారణ.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే,, వై. సి. పి జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం మాచనూరు పంచాయతీ, ఏరాసు పల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు ఎగ్గెన. మల్లేశ్వర్ రెడ్డి కుమారుని వివాహానికి బుధవారం నాడు కమలాపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి హాజరై వరుడు అమర్నాథరెడ్డి, వధువు ఇందు లను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి, పెండ్లిమర్రి ఎం.పీ.పీ. ఎం. వరలక్ష్మి, ఆమె భర్త వీరారెడ్డి, కడపకు చెందిన ప్రముఖ డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి, లా కాలేజ్ కరస్పాండెంట్ రఘు నాథరెడ్డి, నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ ఎం శివ శంకర్ రెడ్డి, జి నాగ మల్లారెడ్డి ఎం.పీ.టీ.సీ. బసిరెడ్డి, విష్ణు విద్యా మందిర్ కరస్పాండెంట్ ఎం. రమణారెడ్డి ఈ వివాహ వేడుకలలో పాల్గొన్నారు..

## నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందించిన అధికారులు





**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని సింగరాయపల్లె గ్రామం ప్రధాన రహదారిలో నివసిస్తున్న కాలనీ నుండి రోడ్డు మీద డ్రైనేజ్ కాలువ ప్రవహిస్తుందని నేటి దిన పత్రిక సూర్య పేపర్లో " పారిశుధ్యం పై పట్టించుకోని అధికారులు" అనే శీర్షిక ప్రచూరించడం జరిగింది. అయితే ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి బుధవారం డ్రైనేజీ కాలువలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రపరిచారు. దీంతో ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వల్లూరులో పుత్తా జన్మదిన వేడుకలు

**రైతు నాయకుడికి కార్యకర్తల ప్రేమాభివందనం – ప్రజల మనిషి పుత్తా – కేక్ కట్ చేసినా లేబాక నాగేశ్వర్ రెడ్డి**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం వల్లూరు మండల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడాయి, మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, అనంతరం అందరికీ స్వీట్లు పంచి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతు బిడ్డ, ప్రజల మనిషిగా, పార్టీకి అండగా నిలుస్తూ పుత్తా నాయకత్వానికి నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నారు, ఆయన్ను అన్నా అని పిలిచే ప్రతి కార్యకర్తకు ఆయన ఒక ఆత్మీయుడు గా ప్రజల్లో కలిసిపోతూ అండగా నిలవడం ఆయనకే సాధ్యం, ఆయన ఆరోగ్యంగా ఉండాలని, అష్టైశ్వర్యాలతో దీర్ఘాయుష్షుతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాం అని తెలిపారు, వేడుకలో పాల్గొన్న కార్యకర్తలు మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని తనవిగా భావించి ఎప్పుడూ అందుబాటులో ఉండే నేత పుత్తానే. పోరాడే తత్వం, నమ్మిన వారిని వదలని నిబద్ధత ఆయనదే. ఆయన ఆశ్రయించిన కార్యకర్తలకు ఎటువంటి అన్యాయం జరగకుండా ఉండేలా పోరాడే శక్తి ఉన్న నేత అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గడికోట సుధాకర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, చిట్టిబాబు, సురేష్, సుబ్బారెడ్డి, రమణారెడ్డి, తాడిగొట్ల రాఘవరెడ్డి, రామ మోహన్ రెడ్డి, అబ్దుల్ రసూల్, తార, వెంకటేష్ రెడ్డి, సౌజన్య రెడ్డి, కుమార్, సంజీవరెడ్డి, నరసింహ, చంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# సమయాపాలన పాటించని చిన్నకేశంపల్లె, తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లను సస్పెండ్ చేయాలి

**డివైఎఫ్ఐ దళిత ప్రజా సంఘాలు డిమాండ్ – ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో గొర్రెలు మేకలు, బర్రెలు చనిపోయినందుకు గాను ఈ డాక్టర్ల ద్వారా వారికి నష్టపరిహారం ఇప్పించాలి.. – చెన్నకేశంపల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు ధర్నా – డాక్టర్లపై మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతాం – డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..**

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం లోని చెన్నకేశం పల్లె మరియు తిరువెంగళపురం వెటర్నరీ డాక్టర్లు పశు వైద్యశాల నందు సమయా పాలన పాటించకుండా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనరసయ్య, పవన్ కుమార్ వారిని సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలనిడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. గత నాలుగు నెలల నుండి ఉదయం పూట ఆసుపత్రికి విధులకు వచ్చి మధ్యాహ్నానికి పశువైద్యశాలను మూసివేసివెళ్తున్న డాక్టర్లు మరియు సిబ్బందిని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలి అంటూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో చెన్నకేశం పల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు డివైఎఫ్ఐ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు అక్కడ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు మాట్లాడుతూ...... ఈ డాక్టర్స్ గతంలో పనిచేసిన వెటర్నరీ హాస్పిటల్ కు సకాలంలో హాజరు కాకుండా ఉదయం మాత్రమే హాజరవుతున్నారు మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసి వేస్తారు ఉదయం రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతున్నది గ్రామంలో ఆరోగ్య వైద్యం చేయడం కానీ హాస్పిటల్ నందు పశువులకు వైద్యం అందుచుట అరుదుగా ఉంటుంది ప్రజలు అడిగితే నాకు రాజకీయ అండదండలు అధికారుల అండదండలు వారి సహకారాలు మాకు పుష్కలంగా ఉన్నాయి ఎవరు నన్ను ప్రశ్నించలేరు అని చెప్పుకుంటూ ఉంటారు ప్రస్తుతం చెన్నకేశవ పల్లెలో మరియు త్రివేంగలాపురంలో ఇద్దరు డాక్టర్లు అయినా లక్ష్మీనరసయ్య పవన్ కుమార్లు ఉదయం రావడం హాజరు మాస్టర్ నమోదు చేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతుంది మధ్యాహ్నం 12 గంటలకు ఆసుపత్రి మూసి వేయడం జరుగుతుంది అన్నారు పశువులకు వైద్యం అందక చాలావరకు ఇటీవల గ్రామాలలో వందల సంఖ్యలో గొర్రెలు, మేకలు బర్రెలు చనిపోవడం జరిగింది అక్కడక్కడ గ్రామాలలో చనిపోవడం జరిగింది ఆ గ్రామస్తులు తగు చర్యలు నిమిత్తం రాతపూర్వకంగా ఇవ్వడం జరిగినది అని వారన్నారు చెన్నకేశం పల్లెలో వైద్యం నిమిత్తం ఒక గంట కూడా ఉండదు పశువులు మేకలు, గొర్రెలు హాస్పిటల్కు వ్యాధి నివారణ నిమిత్తం తీసుకువెళ్తే హాస్పిటల్ మూసివేసి ఉంటుంది టీకాలు మందులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు . రైతులు పశువులకు వైద్యం




అందక బద్వేల్ పట్టణముకు వెళ్లి టీకాలు మందులు తీసుకొని వైద్యం నిమిత్తం వారే చేసుకోవడం జరుగుతుందన్నారు సదర్ డాక్టర్ గారు బద్వేల్ లోని తన సొంత హాస్పిటల్ సుమిత్రానగర్ సీఎస్ఐ చర్చికి ఎదురుగా ఉంటూ విధులకు హాజరు కాకుండా వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు మూగజీవాలు చనిపోవుటకు కారకుడు అయినాడు గ్రామాలలో సంబంధిత అధికారులు పర్యటించి ప్రజల నుండి సమాచారం తీసుకుంటే వారి ఆగడాలు బహిర్గతం అవుతాయి అన్నారు వారు పశువుల డాక్టర్లని గ్రామాలలో ఎవరికి తెలియదు . ఇది వాస్తవం అన్నారు డ్యూటీకి సక్రమంగా రాకుండా ప్రభుత్వం నుండి వేలకు వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్నటువంటి ఈ డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే జీవో నెంబర్ 610 ప్రకారం స్థానికులకు పోస్టింగ్స్ ఇవ్వకూడదని ఉంది కానీ ఈ డాక్టర్లు ఇద్దరూ అధికారాన్ని అడ్డబెట్టుకొని జిల్లా అధికారులకు వేలకు వేల రూపాయల ముడుపులు చెల్లిస్తూ అక్రమ బదిలీలలో ఇక్కడ రావడం జరిగిందన్నారు వీళ్ళిద్దరూ గతంలో పనిచేసిన చోట కూడా ఇలాగే డ్యూటీకి వెళ్తున్నారని వారి పైన ఎందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటన్నారు కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చనిపోయినటువంటి మూగజీవాలకు వారి ద్వారా నష్టపరిహారం చెల్లించాలని అలాగే డాక్టర్లతో పాటు వారి సిబ్బందిని కూడా సస్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ పట్టణ నాయకులు సురేష్ ఎస్కే ఖలీల్ భాష,రాజు, పృథ్వి, సింహాద్రి, కార్తీక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు చేయాలంటే ప్రతికూలికి ఈకేవైసీ తప్పనిసరి

**– ఎంపీడీవో సుబ్బారెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ముఖ చిత్ర హాజరు కొరకు ప్రతి ఉపాధి హామీ శ్రామికులు మీ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లను సంప్రదించి ఫోటో వారి మొబైల్ లోని యాప్ ద్వారా తీసుకోవాలని దువ్వూరు ఎంపీడీఓ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో సభా భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇక నుండి ఉపాధి హామీ పనులు చేయాలి అంటే ప్రతి కూలీ ఈకేవైసీ కచ్చితంగా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈకేవైసీ చేసుకొని కూలీలు మీ ఫీల్డ్ అసిస్టెంట్ లను గాని, మేట్ల గాని వెంటనే సంప్రదించాలని తెలిపారు. నాలుగు రోజులుగా ఉపాధి హామీ సిబ్బంది ఈకేవైసీ నీ ప్రతి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల ద్వారా చేస్తున్నామని, మొత్తం మండలంలో కూలీలు 13478 మంది ఉంటే ప్రస్తుతం 6092 మందికి ఈకేవైసీ పూర్తి చేశామని ఆయన తెలిపారు. మిగతావి కూడా త్వరలో పూర్తి చేస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ , ఇందిరా ప్రియాంక , టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# పుట్లంపల్లి చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దండి

**చెరువుతో కడపకు కొత్త శోభ**

**నత్తల సాగుతున్న పుట్లంపల్లి చెరువు పనులు**



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నగర శివారు ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలకు ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఉల్లాసాన్ని పెంచే విధంగా పుట్లంపల్లి చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, రాయ లసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు.బుధవారం ఆర్ సి పి ప్రతినిధుల బృందంతో అయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర నిధులతో ఆజాదిక అమృత్ మహొత్సవ్, మిషన్, అమృత్ సరోవర్, పథకం కింద దేశంలోని కొన్ని చెరువులను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుందని, అందులో భాగంగా కడపలోని 134 ఎకరాల విస్తీర్ణం కలిగిన, పుట్లంపల్లి చెరువు కట్టపై 1615 మీటర్ల రహదారి పనులను, చేపట్టి మూడేళ్లు గడచినదని, పనుల వేగవంతంలో నత్తె నయంగా పనులు సాగుతున్నయని, ఈ పనులు ఎప్పటికీ పూర్తవుతాయో అని ఆయన ప్రశ్నించారు.పాలకొండ నుండి ప్రవహించే నీటిని అంతా పుట్లంపల్లి చెరువులో నీటిని నిల్వ వేసుకునే అవకాశం ఉందని, ఆ రకంగా పుట్లంపల్లి, బుడ్డాయిపల్లి, నడింపల్లి చెరువులన్నిటిని నీటితో నింపి అందులో బోటు షికారు సౌకర్యాన్ని, మధ్యలో ఫ్యామిలీ రెస్టారెంట్, ఫంక్షన్ హాలు, నీటిపై ఆడుకునే వివిధ రకాల ఆటలకు సంబంధించినవి, వాటర్ వండర్ ల తరహాలో వినోదాన్ని అందించడంతో పాటు నగర ఆదాయాన్ని సమకూర్చుకునే వెసలపాటు ఉంటుందని దీనితోపాటు భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండటంతో పాటు వ్యవసాయం రెట్టింపు అవుతుందని, ఈ వినోదాల వల్ల నగర ప్రజలకు కొత్త ఉత్తేజాన్ని ఆహ్లాదాన్ని అందించే కేంద్రంగా పుల్లంపల్లి చెరువు ఉంటుందని అన్నారు.ఈ చెరువు అభివృద్ధిలో భాగంగా మట్టి దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారని, చెరువంతా కొండలను తలపించేలా గుట్టలు గుట్టలుగా ఉన్నదని దీనిని మొత్తం సదరం చేసి, పిచ్చి మొక్కలను తొలగించి, చెరువు కట్ట వెంబడి కడప, రాయలసీమకు చెందిన కవులు, సంఘ సంస్కర్తలను, ప్రముఖ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇప్పటికే చెరువు కట్ట వెంబడి వాకర్స్ పెరిగారని, భవిష్యత్తు రోజుల్లో ఈ సంఖ్య లెక్కలేనంతగా పెరుగుతుందని అక్కడక్కడ బెంచీలను ఏర్పాటు చేయాలని, కడప నగరానికి ఈ చెరువు ప్రత్యేకతను సంతరించుకుంటుందని ఆయన తెలిపారు.

# జీఎస్టీ పై అవగాహన సదస్సు, ర్యాలీ

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సును ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ టి.జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై విద్యార్థినీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం జరిగినది, సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జీఎస్టీ ధరల తగ్గింపుపై విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా జీఎస్టీ తగ్గిన ధరలను వివరాలను ఎంత మేరకు ఆదా ఉంటుందనే విషయాలను ప్రజలకు తెలపాలన్నారు. హిస్టరీ అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు ఎలక్ట్రానిక్ యంత్రాలు గృహాలకు అవసరం వచ్చే పరికరాలు తిను బండార వస్తువుల ధరలను క్షుణ్ణంగా పరిశీలించి మార్కెటింగ్ చేయాలన్నారు. మీటింగ్ అనంతరము విద్యార్థినీ విద్యార్థులతో




కళాశాల నుండి కొత్త కలెక్టర్ ఆఫీస్ వరకు 300 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చెప్పలి రాజారావు, అధ్యాపకులు చంద్రమౌళి, అమృత రాజు, సుజాత, పద్మావతి, రోజమ్మ, సుధాకర్ రాజా, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాలలో బయోడైవర్సిటీ వారోత్సవాలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బొటని ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ కంట్రోల్ బోర్డ్ అమరావతి వారి సౌజన్యంతో వైల్డ్ లైఫ్–25 కార్యక్రమాన్ని మరియు బయోడైవర్సిటీ అవగాహన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమల సలీం భాషా అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ ఏ మధుసూదన రెడ్డి వైవి యూనివర్సిటీ కడప మరియు ఎన్ ఖాదరవల్లి రిటైర్డ్ డి ఎఫ్ ఓ, కడప జిల్లా బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ మరియు బోటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వేమల సలీం భాషా అధ్యక్షా ఉపన్యాసం లో బయోడైవర్సిటీ ప్రాధాన్యత గురించి విద్యార్థినులకు వివరించారు అనంతరం ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైల్డ్ లైఫ్ 25 వారోత్సవాల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరిస్తూ వన్యప్రాణులను నిత్యం ప్రతి ఒక్కరూ సంరక్షించాలని వన్యప్రాణులు మరియు మానవులు విడదీయలేని సహ సంబంధాలు కలిగి ఉండి పర్యావరణ పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని తెలియజేశారు అంతేకాకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి



రియూస్ మరియు రీసైకిల్ చేయగల కవర్లను ఉపయోగించాలని తెలియజేశారు. అనంతరం డిస్టిక్ బయోడైవర్సిటీ కోఆర్డినేటర్ ఎన్ ఖాదరవల్లి మాట్లాడుచూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవవైవిద్య సంరక్షణ కోసం చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీని కొరకు అనేక అవగాహన కార్యక్రమాలను వివిధ రకాల విద్యా సముదాయాలలోనూ కళాశాలలోనూ స్కూళ్లలోనూ సమాజంలోనూ అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి జీవి జీవించగలిగే సమాన హక్కులను కలిగి ఉన్నాయని వాటిని సంరక్షించే బాధ్యత మన అందరి మీద ఉందని తెలిపారు.

# అనాథ వృద్ధురాలి అంత్యక్రియలు నిర్వహించిన అభి ట్రస్ట్

## సేవ చేయడం అదృష్టం –ట్రస్ట్ చైర్మన్ డా.విజయ్‌బాబు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న ఒక అనాథ వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు, ఈ విషయాన్ని ఆశ్రమ నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబుకు తెలియజేయగా, ఆయన వెంటనే ట్రస్ట్ సభ్యుడు సురేంద్ర కన్నయ్యతో కలిసి ఆశ్రమానికి చేరుకున్నారు, వృద్ధురాలు కుటుంబం లేని అనాథ కావడంతో, అభి ట్రస్ట్ తరఫున సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు, ఇది చూసిన స్థానికులు అభి ట్రస్ట్ సేవలను ప్రశంసిస్తూ ఇలాంటి మానవత్వం నేటి కాలంలో అరుదైనది అని అభిప్రాయపడ్డారు ఈ సందర్భంగా డా ఎన్. విజయ్ బాబు మాట్లాడుతూ మంచి పని ఎలాంటిదైనా చేయాలి, సేవ చేయడమే నిజమైన అదృష్టం, ఎవరు లేనివారిని ఆదుకోవడంలోనే అసలైన మానవత్వం ఉంది అని తెలిపారు, ఎల్లప్పుడూ సేవలో నిమగ్నంగా ఉండే అభి ట్రస్ట్, ఎక్కడైనా, ఎవరికైనా అవసరమైతే సహాయానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

# “సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ 2.0” అవగాహన కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో “సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ 2.0” అవగాహన కార్యక్రమం అక్టోబర్ 8, 2025 న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల జి.ఎస్.టి విభాగం డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రాజశేఖర్ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులకు జి.ఎస్.టి యొక్క ప్రాముఖ్యత, వినియోగదారులకు కలిగే లాభాలు మరియు పన్ను చెల్లింపులో పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసులు అధ్యక్షత వహించి తమ ప్రసంగంలో గత పన్నుల విధానానికి ప్రస్తుత పన్నుల విధానానికి వచ్చిన మార్పులను వివరించారు. కార్యక్రమానికి జి.ఎస్.టి.ఒలు వై.పుష్పలీల, టి.స్వరాజ్య లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.సి.బాల నారాయణ, డా.రమీజ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# నాగేంద్ర ఆచారి పై కేసు నమోదు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం మెయిన్ రోడ్డులోని గాజుల్ల టీ స్టాల్ వద్ద మంగళవారం మధ్యాహ్నం పోరుమామిళ్ల పట్టణానికి చెందిన దొడ్డేటిపల్లి నాగేంద్ర ఆచారి రోడ్డు పై బైటాయించి వచ్చి పోయే వాహనములకు అడ్డుపడుతూ ప్రజలకు అసౌకర్యము కలిగిస్తున్న అతనిపై పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ మూర్తి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వెలగని వీధి లైట్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దాదాపు గత నాలుగు రోజుల నుండి పట్టణంలోని గీతాశ్రామం వీధి, విజయనగరం వీధికి మధ్యలో వున్న వాటర్ ప్లాంట్ వీధిలో వీధి లైట్ వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వివరాల్లోకెళితే... దాదాపు గత నాలుగు రోజుల నుండి తమ వీధిలో ఆ వీధి చివరన వీధి లైట్లు వెలగక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. దీని వలన రాత్రి సమయంలో పురుగు, పుట్టా తిరిగి తమకు ఇబ్బందులు కలిగే ప్రమాదం వుందని వాపోతున్నారు.కాగా ఈ విషయంపై తాము మున్సిపల్ సిబ్బంది కి వివరించినా వారు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇకనైనా సంబంధిత వీది లైట్ సమస్య పరిష్కరించాలని కోరారు.


# తాను కొత్తపల్లి సర్పంచి శివచంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి వున్నా

## నా వ్యాఖ్యలపై కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధం – ఎంపీపీ శేఖర్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తాను కొత్తపల్లె పంచాయతీ సర్పంచి శివచంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి వున్నానని, ఆ వ్యాఖ్యలపై కాణిపాకం లో ప్రమాణానికి సిద్ధమని ఎంపిపి శేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడివొ కార్యాలయం లోని ఆయన ఛాంబర్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లె సర్పంచ్ శివచంద్రారెడ్డి కి ఏ విషయములోను పరిపూర్ణ అవగాహన లేదన్నారు. మైదుకూరు రోడ్డు లోకి రామేశ్వరం, సోములవారిపల్లె పంచాయితీ నుండి కూడా నీరు వచ్చి చేరుతుందన్నారని ఇది గతం నుండి జరిగే విషయమే కదా అని వివరించారు. మత్స్య కాలనీలో సామాన్య కార్యకర్త పైన అతని కుమారుని గెలుపు విషయాన్ని పదేపదే చెబుతున్న శివచంద్రారెడ్డి ఆ గెలుపు రాచమల్లు లేదా బంగారు రెడ్డి కుటుంబ సభ్యులపై కాదని, గెలిచింది వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డి ల బొమ్మల తోనే అని గుర్తించాలన్నారు. అదేవిధంగా గతంలో అదే పంచాయతీ వార్డు మెంబర్ గా ఆయన భార్య పోటీ చేసి డిపాజిట్ కూడా కోల్పోయిన విషయం గుర్తుంచుకోవాలని, గత సార్వత్రిక ఎన్నికలలో కూటమి గాలిలో కొత్తపల్లె, కానపల్లె గ్రామాలలోనే వైసీపీకి మెజారిటీ లభించిందని వివరించారు. కానీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గతంలో వరదరాజులరెడ్డితో విభేదించి మున్సిపాలిటీలో మూడు నాలుగు వార్డు లలో స్వతంత్రంగా పోటీ చేయించి అభ్యర్థులనందరినీ గెలిపించారని వివరించారు. శివచంద్రారెడ్డి బలాబలాలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తేటతెల్లం అవుతాయన్నారు. తాను ఆయనలా దానధర్మాలు చేసి పబ్లిసిటీ చేసుకోనని తెలిపారు. తన గురించి సోములవారిపల్లె ప్రజానీకానికి, తమ పార్టీ వారికి తెలిస్తే చాలన్నారు. శివచంద్రారెడ్డి ఏకంగా నా భూమినే కబ్జా చేసే యత్నం చేశారని గుర్తు చేశారు. సోములవారిపల్లె పంచాయతీ ఏర్పడి 40 సంవత్సరాలు అయిందని, అక్కడి ప్రజలంతా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారేనని, తాను తనకు ఓటు పుట్టిన నాటి నుండి ఆ పంచాయతీ వాసినే అని వివరించారు. మైదుకూరు రోడ్డుపై వర్షం వెలిసిన 6 గంటల తర్వాత కూడా నీరు నిలవడమే శివచంద్రారెడ్డి అభివృద్ధి అని విమర్శించారు. శివచంద్రారెడ్డి కి చిత్తశుద్ధి వుంటే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న ఆయనకు సంబంధించిన రూములను మార్కింగ్ వేసిన మేర తొలగించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. అదేవిధంగా మంచి వ్యక్తుల సలహా తీసుకుంటే మేలని సూచించారు. తన ఆస్తి విషయం ప్రస్తావించిన ఆయన తనకు, తన భార్య కు వున్న ఆస్తిని తనఖా నుండి విడిపించి 3 కోట్ల రూపాయలు ఇస్తే ఎవరికైనా రాణిస్తామని వివరించారు. ఇటీవల, ప్రస్తుతం తాను చేసిన వ్యాఖ్యలపై తతాను కాణిపాకం లో ప్రమాణం చేయడానికి సిద్ధమని తెలిపారు. తాను అవినీతి చేసి వుంటే వారి ప్రభుత్వంలో నిరూపించాలన్నారు. స్టాంప్ డ్యూటీలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, పంచాయతీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ని అడగాలని సూచించారు.

# సిఎస్ఐ సెంటర్ చర్చ్ బిషప్ డాక్టర్ ఐజాక్ వరప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సీఎస్ఐ సెంట్రల్ చర్చి బిషప్, రాయలసీమ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ ఐజాక్ వరప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకంగా ఉందని పలువురు క్రైస్తవ ప్రముఖులు తెలిపారు. బిషప్ ఐజాక్ వరప్రసాద్ జన్మదిన సందర్భంగా కడప నగరంలోని సీఎస్ఐ ప్రాంగణంలో పెద్ద ఎత్తున వైద్య, రక్తదాన శిబిరాలు, అన్నదానంతోపాటు ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత బిషప్‌చే భారీ కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి యూత్ బోర్డ్ సెక్రెటరీ మోజస్, అసిస్టెంట్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ వినయ్ కుమార్‌లు మాట్లాడుతూ రాయలసీమ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ ఐజాక్ వరప్రసాద్ ఆధ్యాతిక్మక సేవలు ప్రశంసనీయమన్నారు. అలాగే ఆయన సమాజానికి తనవంతుగా సేవలు అందించాలని నిరంతరం ఆలోచిస్తుంటారన్నారు. రాయలసీమ డయాసిస్‌కు ఇలాంటి ఉత్తమ వ్యక్తి బిషప్‌గా రావడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులతో పాటు గురువుల పాల్గొనడం పట్ల వారిని కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల నిర్వహణకు తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ ప్రతినిధులు రెవరెండ్ బెనహర్, ఆనంద్, సెక్రటరీ సాల్మన్, ప్రశాంత్ క్రైస్తవ గురువులు, పెద్ద ఎత్తున విశ్వాసులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహం తనిఖీ చేసిన సివిల్ జడ్జ్

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :**

కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహమును, బుధవారం కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని ఆదేశాల మేరకు బాబా ఫక్రుద్దీన్ సివిల్ జడ్జి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఆహారం మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 తెలిపారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, ఉచిత న్యాయ సహాయము మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము, ప్రభుత్వ పరిశీలన గృహము సూపర్ ఇండెంట్, డిస్టిక్ ప్రొబేషన్ ఆఫీసర్, వైద్యాధికారిణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్టీ 2.0 పై అవగాహన సదస్సు, ర్యాలీ



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** సామాన్యులపై భారం తగ్గించడం జీఎస్టీ 2.0 లక్ష్యం అని పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఇందిర గారు తెలిపారు. బుధవారం ఉదయం కళాశాలలో విద్యార్థులకు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జీఎస్టీ 2.0తో ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఆమె తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు అమల్లోకి వస్తాయని వివరించారు. దేశంలోని ప్రతి పౌరుడికి వర్తించే ఏకైక పన్ను వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అని చెప్పారు. కొత్త జీఎస్టీ 2.0 లో రేట్లు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రస్తుత నాలుగు స్లాబ్‌లైన 5%, 12%, 18%, 28లకు బదులుగా ఇకపై దేశవ్యాప్తంగా జీఎస్టీ 2.0 కింద కేవలం రెండు స్లాబ్‌లు – 5%, 18% మాత్రమే ఉంటాయని వివరించారు. ఇది సాధారణ వినియోగ వస్తువులకు 5% మరియు ఇతర వస్తువులకు 18%గా ఉంటుందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల సబ్బులు, టూత్‌పేస్ట్ వంటి గృహావసర వస్తువులపై పన్నులను 5% లేదా సున్నాకి తగ్గించారని, ప్రాణరక్షక మందులను 12% నుండి సున్నా లేదా 5%కి తగ్గించారని వివరించారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, టీవీలు, సిమెంట్ వంటి 90% వస్తువులపై పన్నును 28% నుండి 18%కి తగ్గించడం మధ్యతరగతికి ఉపశమనం కలిగించిందని తెలిపారు. 12% జీఎస్టీ ఉన్న 99% వస్తువులు ఇప్పుడు జీఎస్టీ 2.0 కింద 5% స్లాబ్ కిందకు వచ్చాయని చెప్పారు. సంక్షేమ పథకాలు, రహదారులు, విమానాశ్రయాలు, వందే భారత్ రైళ్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి జీఎస్టీ ద్వారా సమకూరిన ఆదాయంతోనే సాధ్యమవుతోందని వివరించారు.

జీఎస్టీ ఆదాయం 2018లో రూ.7.19 లక్షల కోట్ల నుండి 2025 నాటికి రూ.22.08 లక్షల కోట్లకు పెరిగిందని, గతంలో 65 లక్షలుగా ఉన్న పన్ను చెల్లింపుదారుల సంఖ్య ఇప్పుడు 1.51 కోట్లకు పెరిగిందని ప్రిన్సిపాల్ కె. ఇందిర తెలిపారు.



## అవాంఛనీ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు

### రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ - పులివెందుల డిఎస్పి మురళి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో నియోజకవర్గంలోనిరౌడీషీటర్లకు బుధవారం డిఎస్పి మురళి నాయక్, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఘర్షణకు పాల్పడుతూ, ప్రజల జనజీవనానికి ఇబ్బంది కలిగిస్తూ ఘర్షణలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఎలాంటి అవాంఛనీ సంఘటనకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రశాంతమైన వాతావరణంలో జీవనం కొనసాగించాలని భవిష్యత్తును నాశనం చేసుకోకుండా శాంతి వైపు నడుస్తూ పల్లెలను ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించేలా జీవనం సాగించాలన్నారు . ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రమణ, తొండూరు ఎస్సై గణ మద్దిలేటి, వేముల ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# బస్సులు రాక విద్యార్ధుల అవస్థలు

### విద్యార్థులకు అండగా నిలిచిన వల్లూరు పోలీసులు - పోలీసుల చొరవతో స్కూల్ వాన్లతో ఇంటికే చేరిన విద్యార్థులు

### ఎస్సై ఓబన్న మానవత్వం - ప్రజల ప్రశంసలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీసులు దైవస్వరూపంగా అండగా నిలిచారు, ప్రతి రోజూ 4 గంటలకే స్కూల్ వదిలిన విద్యార్థులకు, బుధవారం సాయంత్రం 6 గంటలు దాటినా బస్సులు రాక వేచి చూడాల్సి వచ్చింది విద్యార్థులు, కమలాపురం, యర్రగుంట్ల, కోగటం ప్రాంతాలకు చెందిన విద్యార్థులు స్కూల్ నుంచి గణేష్ పురం బస్టాండ్ వరకు వచ్చి ఆశగా బస్సు కోసం ఎదురుచూస్తుండగా 6 గంటలయిన సమయంలో, ఆ విషయాన్ని గమనించిన వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న అక్కడికి వచ్చి, సమస్యను తెలుసుకున్నారు, వివరాలు తెలుసుకుంటే, ఆర్డినరీ బస్సు డ్రైవర్ల గొడవతో వారు స్ట్రైక్‌కు దిగినట్లు సమాచారం, దీంతో విద్యార్థులు ఇంటికి వెళ్లే మార్గం లేక అయోమయంలో పడిపోయారు, కొంతమంది తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలతో వచ్చి తమ పిల్లలను తీసుకెళ్లగా, మిగిలినవారు అక్కడే ఎదురుచూస్తుండగా, ఎస్సై పెద్ద ఓబన్న తక్షణమే స్పందించి సమీపంలోని ప్రైవేటు స్కూల్ వాన్ల సహాయంతో విద్యార్థులను వారి తమ గ్రామాలకు సురక్షితంగా పంపే ఏర్పాట్లు చేశారు, పోలీసులు తీసుకున్న ఈ శ్రమ, మానవత్వంతో చేసిన ఈ సహాయం అందరికీ అభినందనీయమైంది, పోలీస్ అంటే కేవలం కఠినమైన డ్యూటీ అని కాదు, మానవత్వంతో కూడిన సేవారూపమేనని చాటి చెప్పిన ఘనత ఎస్సై ఓబన్నకు దక్కింది అంటూ స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు, ఇటీవలి కాలంలో వల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పెద్ద ఓబన్న ప్రజల పట్ల చూపిస్తున్న మానవతా స్పందన, సహాయంతో ఎన్నో మంచి కార్యక్రమాలకు తోడ్పడుతూ ముందుండటం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది, మేమున్నాం అనే ధైర్యాన్ని చూపిస్తూ ఎప్పటికప్పుడు స్పందిస్తున్న పోలీసుల సేవలు మరువలేనివని గ్రామస్థులు చెప్పుకొచ్చారు.

# చెన్నూరులో ఘనంగా పుత్తా పుట్టినరోజు వేడుకలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలో బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ఎల్లవేళలా దేవుడి దీవెనలతో ఆయురారోగ్యాలతో ఉంటూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కే.విజయభాస్కర్ రెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ టి. వెంకట సుబ్బారెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల చలపతి,నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, కొండపేట ఆర్ సుధాకర్ రెడ్డి, తెలుగు యువత నాయకులు సంజీవ్ పవన్,మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి,మైనార్టీ నాయకులు షబ్బీర్ హుస్సేన్, చెంగల వెంకటసుబ్బయ్య, గౌస్ పీర్,మంజూర్ అహ్మద్, డాక్టర్ పిచ్చయ్య, మల్లె సుబ్బయ్య, ఆవుల శంకర్ రెడ్డి, జి.మల్లికార్జున రెడ్డి,కేసు వెంకటసుబ్బారెడ్డి,రైతు నాయకుడు అల్లాడు రాజ శేఖర్ రెడ్డి ,ఎస్సీ సెల్ నాయకులు రాము, మన్నూరు రాజగోపాలుడు, పుల్లారెడ్డితోపాటు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 6 నుండి 10 వరకు జరుగుతున్న ప్రపంచ మెంటల్ హెల్త్ వారోత్సవాలలో భాగంగా, మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రూత్ ఆరోగ్య మేరీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నిత్యానంద రాజులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో చదివి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ విజయ్ చంద్ర,విద్యార్థులకు మానసిక ఆరోగ్యం,ఒత్తిడి నిర్వహణ,సానుకూల ఆలోచనా విధానం ప్రాముఖ్యతపై సూచనలు ఇస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు గంగిరెడ్డి, సునీత, ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బరాజు,పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షనర్లకు కరువు బత్యం ప్రకటించాలి

### ఎపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్





**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు కరువు భత్యం మధ్యంత్రరభృతిలను వెంటనే ప్రకటించాలని ఎపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం ఏపీటీఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన రాజుపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలపై చర్చించారుఈ సందర్భంగా ఎపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ నాలుగు విడతల కరువు బత్యం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు 30 శాతం అందించాలన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు విడతల కరువు బత్యం ప్రకటించింది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక డిఏ ప్రకటించలేదన్నారు 2023 జూలై నుంచి 12వ పిఆర్సి అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ పిఆర్సి కమిషన్ ను నియమించలేదన్నారు వెంటనే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు పెన్షనర్లకు చెల్లించాల్సిన దాదాపు 30 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు సరెండర్ లీవ్ బిల్లులు ట్రెజరీలకు సమర్పించి మూడేళ్లు కావస్తున్న ఇంతవరకు చెల్లించలేదు అన్నారు టీచర్లను బోధ నేతర కార్యక్రమాల నుంచి మినహాయించాలన్నారు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కారం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహా కుమార్ రామదస్తగిరి రెడ్డి జిల్లా కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి రమణారెడ్డి దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం




బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపులో భాగంగా మండల కేంద్రంలోని విరాట్ నగర్ నందు అపరిశుభ్రతగా ఉన్న ప్రదేశాన్ని స్వచ్ఛ భారత్‌లో భాగంగా పరిశుభ్రంగా చేశారు. ఈకార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ మాధవ రెడ్డి ,ఎస్.కె వల్లి పర్యవేక్షణలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గూడూరు కిరణ్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్‌లో భాగంగా బుధవారం వ్యక్తిగత పరిశుభ్రత - పరిసరాలు పరిశుభ్రత వంటి అంశాలకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కామర్స్ లెక్చరర్ జగన్, మాథ్స్ లెక్చరర్ శారద, బాటని లెక్చరర్ బాల సుబ్బయ్య, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులంపేరుతో దూషించి చంపేందుకు ప్రయత్నించాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వేణు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వేణు అనే వ్యక్తి తన ఇంటి వద్ద బుధవారం పనులు నిర్వహిస్తుండగా, పులివెందుల పట్టణం చెన్నారెడ్డి కాలనీకి చెందిన షఫీ అనే వ్యక్తి తమ గ్రామానికి వచ్చి నువ్వు బీటెక్ రవి బ్యానర్లు కడతావా అని కులం పేరుతో దూషించి కాలితో తన్ని, రాడ్డుతో తలపై కొట్టి చంపేందుకు ప్రయత్నించాడని దీంతో తలకు చేయి అడ్డం పెట్టడంతో చేయి విరిగిందని వేణు తెలిపారు. కొంతమంది కేకలు వేయగా అతను తప్పించుకొని పారిపోయారన్నారు. వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చి కేసు పెట్టడం జరిగిందన్నారు.

# గుడిపాడులో స్థలం వివాదంలో ఘర్షణ ఇరువర్గాలకు గాయలు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గుడిపాడు గ్రామానికి చెందిన కొండన్న గారి రామసిద్దయ్య,కొలవి వీరనారాయణ అనే వీరి ఇరువురు నాయి బ్రాహ్మణులు, వీరికి గత 20 సంవత్సరముల నుండి స్థలం గురించి తకరాలు పడుతూ ఉండినారు. బుధవారం వీరనారాయణ స్థలం నాదే అని జెసిబి తో పని చేయించుకోవాలని అనుకున్నప్పుడు, రామసిద్దయ్య, వాళ్ల స్థలం మాకు చెందింది. ఎలా మీరు చదును చేస్తారు అని గొడవపడి కట్టెలతో రాళ్లతో కొట్టుకోగా ఇరువర్గాల వారికి రక్త గాయాలు కలిగి ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు చేరారు. రాబడిన సమాచారం మేరకు ఇరువర్గాల వారిపై దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ కేసు నమోదుచేశారు

# మాడిశెట్టికి ఘన సన్మానం



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన మాడిశెట్టి శివ కుమార్‌ను జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య ఆధ్వర్యంలో బుధవారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. వైయస్సార్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాడిశెట్టి శివకుమార్ ను ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. వైఎస్ఆర్సీపీ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మాడిశెట్టి శివ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జయరామ కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మహమ్మద్ అలీ, వైయస్ఆర్సీపీ నాయకులు మోపురి ప్రశాంత్ కుమార్, నాగరాజుతో పాటు ఇతరుల పాల్గొన్నారు.

# 10, 11న కళాక్షేత్రంలో ఎలక్ట్రానిక్స్, హెూమ్ అప్లయెన్సెస్ ప్రదర్శన

**కడప - మేజర్‌న్యూస్ :** ప్రజల్లో అవగాహన కల్పించడానికి, "సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్" రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా, ఎలక్ట్రానిక్స్ మరియు హెూమ్ అప్లయెన్సెస్ ప్రదర్శన, సేల్స్‌ను ఈ నెల 10, 11 తేదీలలో కడప పట్టణంలోని కళాక్షేత్ర ప్రాంగణం లో, నిర్వహించబడుతుంది. ఈ ప్రదర్శనలో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మరియు గృహెూపకరణాల కంపెనీలు పాల్గొని, జీఎస్టీ- 2.0 సంస్కరణల ద్వారా వినియోగదారులకు అందుతున్న తగ్గిన పన్నులు, సేవింగ్స్ మరియు ఉత్పత్తులపై లభించే లాభాల గురించి ప్రజలకు వివరించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలు నూతన జీఎస్టీ విధానం ద్వారా వస్తువులు మరియు సేవలపై లభించే ఆర్థిక ప్రయోజనాలను తెలుసుకొని, "సూపర్ సేవింగ్స్" అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. ప్రదర్శనలో పలు సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేయబడతాయి. అలాగే వినియోగదారులకు ఉచిత సలహా, అవగాహన బుక్లెట్లు, మరియు ప్రదర్శనలో ప్రత్యేక రాయితీలు కూడా లభిస్తాయని కడప జాయింట్ కమిషనర్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### విద్యుత్ ఏఈఈ జగదీశ్వర్ రెడ్డి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయానికి ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఏ ఈ ఈ జగదీశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ 09.10.2025 తేదీన గురువారం పులివెందుల పట్టణం లో 33/11 కె వి డిగ్రీ కాలేజ్ మరియు33/11 కెవి కోతి సమాధి సబ్‌స్టేషన్లో ఎనర్జీ మీటర్స్ ఏర్పాటు చేసే ప్రోగ్రామ్ ఉంది కావున 30 నిమిషాలు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దయచేసి వినియోగదారులు సహకరించవలసినదిగా కోల్పోవడం జరుగుతోందని విద్యుత్ శాఖ ఏఈఈ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

# బాలిక అదృశ్యం

### కేసు నమోదు చేసిన పోలీసులు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని చాకలి వీధిలో ఉంటున్న 17 సం"లు వయస్సు గల బాలిక మంగళవారం రాత్రి ఇంటిలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఆమె తల్లి పిర్యాదు మేరకు పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి బాలిక అదృశ్యం పై కేసు నమోదు చేశారు

# కడప పురపాలికలో బీసీలకు.. 17 స్థానాలు కేటాయించాల్సిందే

### అధికారుల తప్పిదం వల్ల 17 నుంచి 9 స్థానాలకే పరిమితం న్యాయపోరాటానికైనా, ప్రజాందోళన కైనా సిద్ధం కావాలి

**కడవ ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** వచ్చే కడప నగరపాలక సంస్థ ఎన్నికల్లో జనాభా ప్రకారం బీసీలకు 17 డివిజన్లను కేటాయించాల్సిందేనని పలువురు బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మొదటి పాలకవర్గంలో 17 స్థావాలను బీసీలకు కేటాయిం చగా క్రమక్రమంగా తగ్గిపోయి ప్రస్తుతం పాలకవర్గంలో 9. స్థానాలనే కేటాయించడం వెనుక అధికారులు ఘోర తప్పిదమేనని వారు పేర్కొన్నారు. రాజ్యాంగపరంగా సిద్ధించిన రిజర్వేషన్లను బీసీలకు పక్కాగా అమలు చేయా ల్సిందేవని, లేనిపక్షంలో న్యాయపోరాటానికైనా ప్రజాం దోళ నకైనా సిద్ధం కావాలని బీసీ నాయకుడు బాలకృష్ణ యాద వ్, మాజీ కార్పొరేటర్ హరినారాయణ, బీసీ సంఘా ల నాయకులు దుదుం రెడ్డి బాబు, సుధాకర్ పిలుపు నిచ్చారు. ఈరోజు స్థానిక వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్ద సంఖ్యలో బీసీ సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీలు అంటే చిన్నచూపు అనే భావన అందరిలో పోవాలంటే బలమైన శక్తిగా ఎదగడమే ఏకైక మార్గమని అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో ముందుకు సాగి తమ హక్కులను పరిరక్షించుకోవాలన్నారు ఇందుకు న్యాయ పోరాటానికైనా ప్రజా



ఆందోళన కైనా సిద్ధపడాలని భవిష్యత్ కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు బీసీల రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో ముఖ్యమంత్రితో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలను కలవనున్నట్లు వారు తెలిపారు రాజ్యాంగపరంగా అందాల్సిన రిజర్వేషన్లలో ఇటువంటి కోత వేసిన పోరాటం తప్పదని అందుకు బీసీలంతా సిద్ధపడాలని పిలుపునిచ్చారు తమలోని అనైక్యత అవగాహన లోపం వల్లనే రాజకీయపరంగా నష్టం జరుగుతుందని గ్రహించి ఐకమత్యంతో ముందుకు సాగాలన్న ఈ సమావేశంలో బీసీ నాయకులు మోతుకూరి సుబ్బరాయుడు బండి ప్రభాకర్ చిన్నబాబు జయలక్ష్మి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ళలోపు పిల్లలకి ఈ ఫుడ్స్ ప్రమాదం

### ప్రమాదకరమైన ఫుడ్ పిల్లలకు పెట్టకుండా జాగ్రత్త వహించండి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పెద్దవారు ఫుడ్ విషయంలో ఎలా జాగ్రత్తలు తీసుకుంటారో పిల్లల విషయంలోనూ అలానే జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని ఫుడ్స్ వారికి పెట్టకపోవడమే మంచిది. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వారు ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. వారి బరువు పెరగడం దగ్గర్నుంచి హెల్త్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. జలుబు, దగ్గు వచ్చిందంటే చిన్న చిన్న ఇంటి చిట్కాలు పాటించే పేరెంట్స్ వారి బరువు, ఎత్తు పెంచేందుకు కొన్ని ఫుడ్స్ ఇస్తుంటారు. అయితే, ఇవన్నీ హెల్దీ ఫుడ్స్ అయితే, అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి ఐదేళ్ళలోపు పిల్లలకి కొన్ని ఫుడ్స్ ఇవ్వకపోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల పిల్లల ఆరోగ్యంపై చాలా ఎఫెక్ట్ పడుతుందని చెబుతున్నారు. మరి ఆ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.

**ఆవు పాలు**

ఆవు పాలు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని తీసుకోవడం వల్ల పెద్దలకు, పిల్లలకి కూడా చాలా మంచివి. అయితే, సంవత్సరంలోపు వయసున్న పిల్లలకి ఈ ఆవుపాలు మంచిది కాదని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల పిల్లలకి జీర్ణ సమస్యలతో పాటు మరికొన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది.

**ప్రాసెస్డ్ మీట్..**

అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ళలోపు వారికి ప్రాసెస్డ్ మీట్ ఇవ్వకూడదు. ఇందులో ఎక్కువగా సోడియం ఉంటుంది. దీంతోపాటు పిల్లలకి హాని కలిగించే అన్‌హెల్దీ ఫ్యాట్స్ ఉంటాయి. అంతేకాకుండా సోడా, ఫ్రూట్ జ్యూస్ కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. వీటిని ఇవ్వడం వల్ల పిల్లలకి ఊబకాయం వంటి సమస్యలు వస్తాయి. దీంతో పాటు దంతాల సమస్యలొస్తాయి.

**తేనెజి**

పిల్లలు పుట్టగానే వారి నాలుకపై తేనెని రాస్తారు చాలా మంది. కానీ, ఇది మంచిది కాదు. పుట్టిన పిల్లలకే కాదు.. సంవత్సరం, రెండేళ్ళ పిల్లలకి కూడా తేనె ఇవ్వకూడదని అంటున్నారు నిపుణులు. దీనికి కారణం తేనెలో కొన్ని టాక్సిక్ బ్యాక్టీరియాలు ఉండడమే దీని వల్ల అవి పిల్లలపై నెగెటివ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి ఫుడ్ పాయిజనింగ్‌కి కారణమవుతాయి.

**ఫ్రైడ్ ఫుడ్స్**

ఫ్రై చేసిన ఫుడ్స్ కూడా పిల్లలకి మంచివి కావు. ఈ చిలప్స్‌ని, ఫ్రైస్‌ని ఎక్కువగా నూనెలో ఫ్రై చేస్తారు. ఇవి ఆరోగ్యానికి మంచివి కావు. దీని వల్ల బాడీలో ట్రాన్స్ ఫ్యాట్ పెరిగి పిల్లలకి అనేక చాలా సమస్యలొస్తాయి. బరువు పెరుగుతారు . వీటితో పాటు ఫాస్ట్ ఫుడ్ కూడా. ఇది కూడా పిల్లల ఆరోగ్యానికి అంత మంచిది కాదు. కాబట్టి, వీటిని కూడా ఇవ్వొద్దు.

షుగర్ ఫుడ్స్

షుగర్ ఫుడ్స్, డ్రింక్స్ అంటే కేక్స్, పేస్ట్రీస్, స్వీట్స్, చాక్లెట్స్, కూల్ డ్రింక్స్, ప్యాకేజ్ ఫుడ్స్ పెద్దవారికే కాదు.. చిన్నపిల్లలకి కూడా మంచిది కాదు. వీటితో పాటు చిప్స్, బిస్కెట్స్, కుకీస్‌లో కూడా ఎక్కువగా ఫ్యాట్స్, షుగర్స్ ఉంటాయి. పోషక విలువలు తక్కువగా ఉంటాయి. మీ పిల్లలు బిస్కెట్స్ ఇష్టంగా తింటే వాటిని ఇంట్లోనే తయారుచేసి ఇవ్వడం మంచిది.

**టీ కాఫీ**

టీ, కాఫీలు కూడా పిల్లలకి మంచిది కాదు. ముఖ్యంగా కాఫీలోని కెఫిన్ పిల్లల నాడీ వ్యవస్థపై నెగెటివ్ ఎఫెక్ట్‌ని చూపిస్తుంది. దీంతో పిల్లల్లో నిద్రలేమి సమస్య వస్తుంది. కాబట్టి, 12 ఏళ్ళలోపు చిన్నారులకి కాఫీ వంటివి ఇవ్వకపోవడమే మంచిది. కావున పిల్లల విషయంలో ముఖ్యంగా ఈ జాగ్రత్తలు తీసుకొని వారిని తల్లిదండ్రులు కాపాడతారని ఆశిద్దాం...

# క్యాంపస్ సెలక్షన్ లో 19 మంది ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:**

మండలం లోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు బుధవారం బెంగళూరుకు చెందిన కీ లింక్ బిజినెస్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు డిప్లొమా ఫైనలియర్ విద్యార్థులకు క్యాడ్ డిజైన్ ఇంజనీర్ ఉద్యోగాలకు, బీటెక్ వారికి ఆటో క్యాడ్ డిజైన్ ఇంజనీర్ మరియు ఎం. బీ. ఏ. వారికి హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల కోసం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో డిప్లొమా ఈఈఈ నందు ఒకరు, ఈసీఈ లో ముగ్గురు, బీటెక్ నందు సివిల్ లో నలుగురు, ఈఈఈ లో ముగ్గురు, ఈసిఈ లో ఐదుగురు, ఎం.బి.ఏ. లో ముగ్గురు మొత్తం 19 మంది ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఎంపికైన డిప్లొమా వారికి నెలకు 18 వేల నుంచి 21 వేలు, బీటెక్ వారికి 2.6 లక్షలు, ఎం. బి.ఏ. వారికి 2.4 లక్షలు ఏడాదికి వేతనం ఉంటుందని టీ. పి.ఓ. సునీల్ చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరెస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డా.ఏ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్ ఓ డి లు అభినందించారు

